# ఇచ్చిన హామీల కంటే ఎన్నోరెట్లు అభివృద్ధి

**• ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**



కృష్ణానగర్‌లో సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు


కాచిగూడ, నవంబర్ 13 : మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే ఎన్నో రెట్లు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించినట్లు, అందుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని అంబర్‌పేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. కంటి ముందు నియోజకవర్గం అభివృద్ధి, ఇంటి ముందు అభ్యర్థి అంటూ ప్రజల ఆశీర్వాదం కోరుతూ ప్రతి ఓటర్‌ను ఆకట్టుకుంటున్నాడు. సోమవారం గోల్నాక డివిజన్‌లోని కృష్ణానగర్–ఏ, బీ, సీ, న్యూ కృష్ణానగర్ ప్రాంతాల్లో వందలాది మందితో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ.. పేదలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ అందజేస్తున్నారని పేర్కొన్నారు. విడతల వారీగా పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచుతామని, రూ. 400 గ్యాస్ సిలిండర్, రేషన్‌కార్డుదా రులకు సన్న బియ్యం అందజేస్తామన్నారు.అంబర్‌పేట నియోజకవర్గంలో ని ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని, మరోసారి మ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంతో పోల్చితే గత నలుగున్నర ఏండ్లలో ఊహించని విధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, డివిజన్‌లో మౌలిక వసతులు కల్పించామని, మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. నిత్యం జనాల మధ్య ఉంటూ పనిచేసే తనను అంబర్‌పేట ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ఏ బస్తీ, కాలనీకి వెళ్లినా మహిళలు, స్థానికులు మంగళ హారతులతో బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, అబ్దుల్ కబీర్, భరత్‌రాజ్ ముదిరాజ్, గండికోట జనార్దన్, కాలేరు రామకృష్ణ, ఆర్‌కె బాబు, రెడపాక రాము, శేషుపేరి, భూపతి లక్ష్మణ్, లక్ష్మి ముదిరాజ్, సురేశ్‌గౌడ్, కాలేరు రాజు, నర్సింగ్‌యాదవ్, అంజయ్యాచారి, ప్రభాకర్, రాజన్, అంబటి రవి, పట్లూరి సతీశ్, మోబిన్, ముస్తఫాఅలీ, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమ, ధనలక్ష్మితో పాటు స్థానికులు పాల్గొన్నారు.



కృష్ణానగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్



వృద్ధురాలికి పెంచిన పెన్షన్ గురించి వివరిస్తున్న అభ్యర్థి కాలేరు వెంకటేశ్



బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మద్దతు పలికిన న్యూ కృష్ణానగర్ బస్తీ వాసులు



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్



న్యూ కృష్ణానగర్‌లో ప్రచారాన్ని నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు

## అంబర్‌పేటలో 'డబుల్' సంతోషం

**• నియోజకవర్గంలో 2,845 లబ్ధిదారులకు ఇండ్లు అందజేత**

గోల్నాక, నవంబర్ 13: నిరుపేదలు సైతం ఆత్మగౌరవంతో బతకాలని సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఒక్క పైసా ఖర్చులేకుండా నిర్మించి అందజేశారు. దీంతో అంబర్‌పేట నియోజకవర్గం పేదల సొంతింటి కల కూడా ఎట్టకేలకు నిజమైంది. గడిచిన గత రెండు నెలల్లో విడతల వారీగా 2 వేల 845 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఇందులో తొలి, రెండవ విడతలో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం ప్రతాప్ సింగారంలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించారు. మిగిలిన 1 వెయ్యి 845 మందికి అదే మండలం రాంపల్లిలో సకల సౌకర్యాలతో నిర్మించిన సముదాయంలో ఇండ్లు కేటాయించారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ వీరికి ఇండ్ల పట్టాలను అందజేయగా వారు డిసెంబర్ నెలలో గృహ ప్రవేశాల కోసం సన్నదం అవుతున్నారు.

**ఒక్కో ఇంటి ఖరీదు దాదాపు రూ.30 లక్షలు..**

దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తెలంగాణలో నిరు పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఒక్క రూపాయి ఖర్చులేకుండా ఇవ్వడం తొలి సారి కాగా... ఒక్కో ఇంటి నిర్మాణానాకి ప్రభుత్వం దాదాపు రూ.10లక్షల వ్యయం ఖర్చు చేస్తోంది. ఇక భూమి మార్కెట్ విలువతో ఒక్కో ఇంటికి రూ. 30లక్షలు చేస్తోంది. ఈ లెక్కన అంబర్ పేట నియోజవకవర్గంలోని 2వేల 845 మంది లబ్ధిదారులకు రూ.853 కోట్ల వరకు వెచ్చించినట్లయింది..



నియోజకవర్గ పేదలకు రాంపల్లిలో
మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయం

## సదర్ వేడుకల్లో పాల్గొనాలని వినతి..



నేడు నారాయణగూడలో నిర్వహించే సదర్ వేడుకల్లో రాజకీయలకు అతీతంగా పాల్గొనాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగాల అనిల్ కుమార్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. నేడు నారాయణగూడలో నిర్వహించే సదర్ ఉత్సవాలకు రావాలని జంగాల అనిల్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి సదర్ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, లల్లూయాదవ్, వెంకటేశ్‌యాదవ్, వినోద్‌యాదవ్, మధన్‌యాదవ్, రవియాదవ్, అశోక్‌యాదవ్, వెంకటేశ్‌యాదవ్, సురేశ్‌యాదవ్ పాల్గొన్నారు. – కాచిగూడ, నవంబర్ 13

## వైభవంగా సదర్ వేడుకలు..



తెలంగాణ సంప్రదాయాలకు యాదవ సోదరులు నిర్వహించే సదర్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కన్నె రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిబోంలిఅడ్డాలో నిర్వహించిన సదర్ ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రకాల దున్నపోతుల విన్యాసాలకు కేంద్రమంత్రి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీమంత్రి కృష్ణయాదవ్, కార్పొరేటర్లు హాజరై తిలకించారు. కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్, శంకర్‌యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు బాబురావుయాదవ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, డాక్టర్ గౌతంరావు పాల్గొన్నారు. – కాచిగూడ,నవంబర్13

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆదరణ..



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం బర్కత్‌పుర అపార్ట్‌మెంట్‌లోని 250 మంది వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాలేరు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ పరిపాలనకు జేజేలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వైపు చూస్తున్న ప్రజలు బీఆర్ఎస్ పార్టీని అదరిస్తున్నారన్నారు. – కాచిగూడ, నవంబర్ 13

## కాలేరుకు కార్మికలోకం మద్దతు..



అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు భారత రాష్ట్ర కార్మిక సంఘం (బీఆర్‌టీయూ) తమ మద్దతు తెలిపింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలె నిరంజన్, అంబర్‌పేట నియోజకవర్గం క్యాబ్ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు కొమ్ము నిరంజన్ తదితరులు కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపంచాలని అభ్యర్థించారు. నాయకులు వెంకన్న, కాశి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట, నవంబర్ 13

## అంబర్‌పేటలో ఏడు నామినేషన్ల తిరస్కరణ

అంబర్‌పేట, నవంబర్ 13: అంబర్‌పేట నియోజకవర్గంలో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 27 మంది నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం వాటి పరిశీలన జరిగింది. ఇందులో 20 మంది నామినేషన్లు సరిగ్గా ఉన్నట్లు తేల్చారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్, బీజేపీ అభ్యర్థి సి.కృష్ణాయాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి సి.రోహిన్‌కుమార్‌రెడ్డిల నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్నట్లు తెలిపారు.